# భారతదేశంలో మెట్రిక్ పూర్వ విద్యాభ్యాసం చేసే ఇతర వెనుకబడిన తరగతుల వారికి ఇచ్చే ఉపకార వేతనముల పథకం.

# (Scheme of pre-metric Scholarships to the other backward classes for studies in India)

## 1. లక్ష్యం (Objective)

స్వాతంత్ర్యం వచ్చి యాభై ఒక్క సంవత్సరాలు దాటినా, దేశంలో విద్య స్థాయిని అభివృద్ధి చేయడానికి ఎటువంటి చర్యలు చేపట్టినా వెనుకబడిన తరగతుల వారిలో అక్షరాస్యత ప్రత్యేకంగా వారి స్త్రీలలో, అతి తక్కువ స్థాయిలో ఉంది. ప్రభుత్వం, ఈ యాభై ఒక్క సంవత్సరాలలో అక్షరాస్యత స్థాయిని పెంచడంలోనూ, విద్యను అభివృద్ధి చేయడంలోనూ, ఎన్నో చర్యలు చేపట్టి సాధ్యమైనంత ప్రగతిని సాధించింది. కానీ అక్షరాస్యతలో ఉన్నత స్థాయికి చేరడానికి సాధించవలసింది చాలా ఉంది. విద్య యందు మరియు ఆర్థికంగా వెనుకబడిన తరగతుల వారికి సరిపడినంత సహకారం, ప్రోత్సాహం అందడంలేదని గుర్తించబడింది. ప్రతీ స్థాయిలోనూ వారికి మరియు వెనుకబడిన వర్గాలు కానివారికి ఎంతో వ్యత్యాసం ఉంది. అందువలన, కొత్త పథకాలను ప్రవేశపెట్టి ప్రత్యేకంగా లక్ష్య వర్గాలైన (Target groups) వెనుకబడిన తరగుతల వారికి ప్రజలలోనూ, వెనుకబడిన తరగతులు కాని వారికి మధ్య యున్న అంతరాలను పోగొట్టి ఒకే స్థాయిలో జీవించే పరిస్థితికి తీసుకురావడానికి తీవ్ర కృషి చేయవలసి ఉంటుంది.

ఇతర వెనుకబడిన తరగతి ప్రజలలోనూ, స్త్రీల అక్షరాస్యతకు సంబంధించి కూడా విచారించతగిన పరిస్థితిలోనే వుండి. కుటుంబాన్ని పరిమితి చేయడంలోనూ, కుటుంబ సభ్యుల వైఖరికి ఒక నిర్దుష్ట రూపం ఇవ్వడంలోనూ స్త్రీలు పోషించే పాత్ర గణనీయమైనది. ఈ వర్గాల ప్రజలలోనూ, స్త్రీల విద్యాభివృద్ధికే వ్యయం చేసే ధనం వారి సామాజిక మరియు ఆర్థిక స్థాయిని వేగంగా పెంచడంలో దోహదం చేయడమే కాకుండా మొత్తం దేశాన్నే అభివృద్ధి పథంలోనికి నడిపిస్తుంది.

పేదవారైన ఇతర వెనుకబడిన తరగతుల వారి పిల్లలు పాఠశాలలకు వెళ్లడం లేదని పరిశీలనలో తేలింది. ఎందుకంటే వారు ఆ సమయంలో వారి తలిదండ్రులకు వారి సాంప్రదాయ వృత్తిలో సహాయం చేయడానికి గాని లేక వారి కుటుంబ పోషణకై ఏదైనా పనిచేయడం గాని చేస్తున్నారు. అందువలన, మెట్రిక్ (ప్రీ-మెట్రిక్) విద్యా ఉపకార వేతన పథకం ఇటువంటి బాలలకు ముఖ్యంగా బలహీనవర్గాలలోని బాలికలకు విద్యాభ్యాసం చేయడానికి సహాయకారిగా ఉంటుంది. ఈ లక్ష్య సాధనకోసమై 'ప్రీ-మెట్రిక్ ' ఉపకార వేతన పథకం ఇతర వెనుకబడిన తరగతుల లోని బలహీన వర్గాల పిల్లల కొరకు ఏర్పాటు చేయబడింది.

2. **<u>పరిధి (Scope)</u>**

దారిద్రియ రేఖకు దిగువను రెట్టింపు పేదరికంలో జీవిస్తున్న ఇతర వెనుకబడిన తరగతుల వారు జనాభాలో అధిక భాగం ఉన్నారు. వీరిలోనే ఎన్నో అసమానతలు ఉన్నాయి. అందువలన ఇతర వెనుకబడిన తరగతుల వారి లోని పేదలైన తలితండ్రుల పిల్లలకు వారి వార్షిక ఆదాయం దారిద్ర్య రేఖకు దిగువన జీవించే వారికన్నా రెండింతలు తక్కువగా ఉన్నప్పుడు ఈ ఉపకార వేతన పథకం ద్వారా బడికి పంపేలా చెయ్యడం దీని యొక్క ముఖ్యోద్దేశం.

3. **<u>అర్హత (Eligibility)</u>**

విద్యార్ధి యొక్క తలిదండ్రుల/సంరక్షకుల అన్ని వనరులతో కలిపిన వార్షిక ఆదాయం రు. 44,500/- లు మించని పరిస్థితులలో ఈ ఉపకార వేతనం మంజూరు చేయబడుతుంది.

**గమనిక (Note): 1** విద్యార్థుల తలిదండ్రులలో ఎవరో ఒకరు బ్రతికి ఉన్నంత కాలం (వివాహిత అయిన నిరుద్యోగి విద్యార్థిని విషయంలో ఆమె భర్త) వారి అన్ని వనరులతో లభించే వార్షిక ఆదాయంను గణిస్తారు. కాని, వేరే ఇతర కుటంబ సభ్యులు సంపాదనాపరులైనప్పటికీ, వారిని పరిగణనలోనికి తీసుకోరు. ఈ ప్రాతిపదిక మీద ఆదాయ ధృవీకరణ పత్రంలో 'ఆదాయం' పై వివరించ వలసి ఉంటుంది. ఒక వేళ ఒక విద్యార్థి తలిదండ్రులిరువురూ మరణించినట్లయితే, . (నిరుద్యోగి అయిన వివాహిత విద్యార్థిని విషయంలో, ఆమె భర్త మరణించినట్లయితే) విద్యార్థి చదువు బాధ్యతను వహించే సంరక్షకుని ఆదాయం గణనలోనికి వస్తుంది. తలిదండ్రులలో ఎవరైనా ఒకరు సంపాదనాపరులైన వారు మరణించి విద్యార్థి యొక్క ఆదాయం అకస్మాత్తుగా తగ్గిపోయి, ఈ పథకంలోని ఆదాయ పరిమితి పరిధిలోనికి వచ్చినట్లయితే, అతడు/ఆమె ఇతర అర్హతలు ఈ పథకంలోని ఉపకారవేతనం పొందడానికి సరిపోయినట్లియితే, ఆ సంఘటన జరిగిన నెల నుండి ఈ ఉపకార వేతనం పొందుటకు అర్హుడు/అర్హురాలు.. ఇటువంటి విద్యార్థుల ఉపకారవేతన ధరఖాస్తులు, ధరఖాస్తులు అందజేయు చివరి తేదీ ముగిసినప్పటికీ, కారుణ్య ప్రాతిపదికాంశంగా పరిగణించి, అంగీకరింపబడతాయి

**గమనిక (Note): 2** ఒక విద్యార్థి యొక్క తలిదండ్రులు గృహవసతి భత్యం (House rent allowance) పొంది ఆదాయపన్ను నుండి ఆ విషయమై మినహాయింపు పొందినట్లయితే, ఆ విద్యార్థి కూడా తన ఆదాయ ధృవీకరణలో 'ఆదాయం' లో ఈ విషయమై మినహాయింపు పొందుతాడు.

**గమనిక (Note): 3**: ఆదాయ ధృవీకరణ పత్రం, ఒక్కసారే ఇవ్వవలసి ఉంటుంది. అంటే విద్యాభ్యాసం కాలం ఒక సంవత్సరానికి మించి ఉన్నా కూడా విద్యా కోర్సులో చేరినప్పుడు మాత్రమే అంద జేయాలి.

4. **<u>విద్యా విధానము మరియు వ్యవధి (Duration and Course of Studies)</u>**

ఇంటినుండి పాఠశాలకు వచ్చే విద్యార్థులకు ప్రీ-మెట్రికి విధానంలో మొదటి తరగతి నుండి లేక ఆ తరువాత తరగతులలో చేరిన నాటినుండి ఉపకారవేతనము ఇవ్వవచ్చును. అదే వసతి గృహంలో నివసిస్తూ పాఠశాలకు వచ్చే విద్యార్థులకు మూడో తరగతి లేక ఆ తరువాతి తరగతుల నుండి చేరే వారికి

ఇవ్వవచ్చును. పదో తరగతి చివరికి ఉపకార వేతనము ఆపి వేయబడుతుంది. ఒక విద్యాసంవత్సరంలో ఇవ్వబడే ఉపకార వేతనము యొక్క కాలవ్యవధి పది నెలలు.

**5. <u>విద్యా సంస్థ (Institution of Study)</u>**

రాష్ట్ర ప్రభుత్వము మరియు కేంద్ర పాలిత ప్రాంత పరివాలనా విభాగములచే గుర్తింపబడిన విద్యా సంస్థలు మరియు ప్రీ-మెట్రిక్ విద్యా విధానములకే ఈ ఉపకారవేతనములు ఇవ్వబడతాయి.

**6. <u>ఉపకార వేతనము యొక్క పరిధి మరియు ప్రత్యేక నిధి (Coverage value of Scholarship and Adhoc Grant).</u>**

i. వసతి గృహ విద్యార్థులు (Hostelers): మూడవ తరగతి (Class III) నుండి పదో తరగతి (Class X) వరకూ చదివే వసతిగృహ విద్యార్థులు ఈ ఉపకార వేతన పరిధిలోనికి వస్తారు. ఉపకార వేతనముల రేట్లు క్రింది విధంగా ఉంటాయి:
   - III తరగతినుండి VIII తరగతి వరకూ - నెలకు రూ. 200/- చొప్పున 10 నెలలు.
   - IX తరగతి నుండి Xవ తరగతి వరకూ - నెలకు రూ. 250/- చొప్పున 10 నెలలు

ii. <u>ఇంటి నుండి వచ్చే విద్యార్థులు (Day Scholars</u>): ఒకటో తరగతి నుండి (Class I) నుండి పదో తరగతి (Class X) చదివే ఇంటి నుండి వచ్చే విద్యార్థులు ఈ ఉపకార వేతన పరిధిలోనికి వస్తారు. ఉపకార వేతనముల రేట్లు ఈ క్రింది విధంగా ఉంటాయిః
   - మొదటి తరగతి నుండి ఐదో తరగతి వరకూ (Class I to Class V) నెలకు రూ. 25/- చొప్పు10 నెలలు.
   - 6వ తరగతి నుండి 8వ తరగతి వరకు (Class VI to Class VIII) నెలకు రూ. 40/- చొప్పున 10 నెలలు.
   - 9వ తరగతి నుండి 10వ తరగతి వరకూ (Class IX to Class X) నెలకు రూ. 50/- చొప్పున 10 నెలలకు.

iii. **ప్రత్యేక నిధి (Adhoc Grant)** ఒక ప్రత్యేకమైన ధన సహాయంగా సంవత్సరానికి రూ. 500/- వంతున ప్రతి విద్యార్థికి సంవత్సరానికి ఇవ్వబడుతుంది, అనగా వసతి గృహ విద్యార్థులు మరియు ఇంటి నుండి వచ్చే విద్యార్థులు అందరూ ఈ ధనాన్ని పొందుతారు.

iv. **ఉపకార వేతనము యొక్క ధనము** పాఠశాలలో చేరిన నాటినుండి తిరిగి వదిలి వేసే వరకూ సెలవులు కాలాన్ని మినహాయించి ఒక సంవత్సర కాలంలో 10 నెలల పాటు ఇవ్వబడుతుంది. కొన్ని సందర్భాలలో మాత్రం విద్యార్థులు ఆలస్యంగా ప్రవేశించి విద్యా సంవత్సరంలో మధ్యలో వదిలి వేస్తే ఆ కాలానికే ఇవ్వబడుతుందీ.

**7. <u>పరిపాలనాధికారము (Administrative Authority)</u>**

ఈ పథకం యొక్క నిర్వహణ రాష్ట్ర ప్రభుత్వములు/కేంద్ర పాలిత ప్రాంత పరిపాలనా విభాగాలు, ఏర్పరచిన విధి విధానాన్ని అనుసరించి అమలు చేయబడుతుంది.

**8. <u>ఎంపిక (Selection)</u>**

విద్యార్థులు ఎంపికకై, వారి రాష్ట్ర ప్రభుత్వములు/కేంద్ర ప్రాంత పరిపాలనా విభాగాగలు ఒక వివరణాత్మకమైన విది విధానాలను తయారు చేస్తాయి.

**9. <u>ఈ ఉపకారవేతనము పొందుటకు ఇతర షరతులు (Other Conditions for Award)</u>**

i. విద్యార్థులు, తమ విద్యాభ్యాస కాలంలో, ఉద్యోగం చేయుట కాని, తమ తలిదండ్రుల పనిలో సహాయం చేయటు కాని చేయరాదు.

ii. ఒక విద్యార్థి, తన తరగతి నుండి ఉత్తీర్ణుడై ఉన్నత తరగతికి వెళ్లే క్రమం తప్పితే, విద్యార్థి సంబంధిత అధికారి నుండి ఈ విషయమై అనివార్య కారణముల వలన అతను తప్పినట్లు ధృవీకరణ పత్రం తీసుకోవాలి. అటువంటి సందర్భాలలో ఉపకార వేతనం రద్దు చేయబడదు. కాని, విద్యార్థి మామూలుగా పరిక్ష రాసి, తప్పినట్లయితే, ఉపకార వేతనం ఆపివేయబడుతుంది.

iii. పాఠశాల క్రమశిక్షణను లేక ఉపకార వేతనము యొక్క వియమ, విబంధనలను ఎవరైనా విద్యార్థి ఉల్లంఘిస్తే, అతడి ఉపకారవేతనము రద్దు చేయబడుతుంది, లేక ఆపివేయబడుతుంది. ఈ నిర్ణయము పాఠశాల అధికార వర్గం తీసుకుంటుంది. రాష్ట్ర ప్రభుత్వములు/కేంద్ర పాలిత ప్రాంత పరిపాలనా విభాగాలు కూడా ఒక విద్యార్థి ఈ పథకము యొక్క నియమ, నిబంధనలను ఉల్లంఘించినట్లు ఋజువు అయితే, ఉపకారవేతనమును వెంటనే రద్దు చేస్తాయి.

iv. ఒక విద్యా సంవత్సర కాలంలో విద్యార్థులు ఒక విద్యా సంస్థ నుండి వేరొక విద్యా సంస్థకు బదిలీ కావడం సాధారణంగా అంగీకరింపబడదు. కానీ, కొన్ని ప్రత్యేక సందర్భాలలో విద్యార్థి విద్యను దృష్టిలో పెట్టుకుని అనుమతినివ్వడం జరుగుతుంది.

v. ఈ పథకం ద్వారా లబ్దిని పొందుతున్న విద్యార్థి ఇక ఏ ఇతర ప్రీ-మెట్రిక్ ఉపకార వేతన పథకం ద్వారా లబ్ధి పొందరాదు.

vi. పాఠశాలకు విద్యార్థులు క్రమం తప్పకుండా హాజరుకావాలి. ఈ విషయమై పాఠశాల యొక్క అధికారి నిర్ణయాధికారాన్ని కలిగి ఉంటాడు.

**10. <u>ఉపకారవేతనం యొక్క పొడిగింపు (Renewal of Scholarship)</u>**

సంబంధిత రాష్ట్ర ప్రభుత్వాలు/కేంద్ర పాలిత ప్రాంత పరిపాలనా విభాగాలు ఒక సారి మంజూరు చేసిన ఉపకార వేతనము సాధారణంగా తరవాతి విద్యా సంవత్సరానికి కూడా పొడిగిస్తాయి. కానీ, విద్యా సంస్థ యొక్క్ ముఖ్యాధికారి కనుక రాష్ట్ర ప్రభుత్వము/కేంద్ర పాలిత ప్రాంత పరిపాలనా విభాగానికి ఈ పథకం యొక్క నియమ, నిబంధనలను విద్యార్థి ఉల్లంఘించినట్లు పిర్యాదు చేస్తే అప్పుడు ఈ ఉపకార వేతనము పొడిగింప బడదు.

## 11. ఈ పథకం యొక్క ప్రకటన (Announcement of Scheme)

సంబంధిత రాష్ట్ర ప్రభుత్వము/కేంద్ర పాలిత ప్రాంత పరిపాలనా విభాగము, ముఖ్యమైన వార్తా పత్రికలు, ప్రాంతీయ పత్రికలలో ప్రకటనల ద్వారా మరియు ఇతర ప్రచార సాధనముల ద్వారా ఈ పథకంను గురించి ఎంతో ముందుగానే ప్రకటనను వెలువరిస్తాయి.

## 12. ధరఖాస్తు చేసుకునే విధానం (Mode of Applying)

రాష్ట్ర ప్రభుత్వము/కేంద్ర పాలిత ప్రాంత పరిపాలనా విభాగములోని ఈ పథకం కొరకు నియమించిన విభాగము ద్వారా ధరఖాస్తు ఫారములు పంపిణీ చేయబడతాయి. ఇదే విభాగము నిర్దేశించిన ధృవీకరణ పత్రం (సర్టిఫికెట్) తో పాటుగా ధరఖాస్తులను నిర్ణీత గడువులోపల తీసుకుంటుంది.

## 13. ఆర్థిక సహాయ ప్రక్రియ (Pattern of Financial Assistance)

కేంద్రం 50 శాతం సహాయాన్ని రాష్ట్రానికి అందజేస్తుంది. ఉపకార వేతనము యొక్క సొమ్మును రాష్ట్ర ప్రభుత్వము/కేంద్ర పాలిత ప్రాంత పరిపాలనా విభాగం తాము తయారు చేసిన విధానం ప్రకారం తాము ఎంపిక చేసిన తమ విద్యార్థులకు చెల్లిస్తాయి. మిగిలిన 50 శాతం రాష్ట్ర ప్రభుత్వము భరిస్తుంది. రాష్ట్ర ప్రభుత్వము యొక్క వాటా అనుమతింపబడిన బడ్జెట్ నిధులను ఉపయోగించి ఈ పథకాన్ని అమలు చేయడంలో కేంద్ర ప్రభుత్వానికి సహకారం కొరకై విన్నవించుకోవాలి. కేంద్ర పాలిత ప్రాంతాలైతే 100 శాతం సహకారం కేంద్రం కల్పిస్తుంది.

## 14. పర్యవేక్షణ (Monitoring)

ఈ పథకంను అమలు పరచే సంస్థల ద్వారా, ఈ పథకం ఆర్థికంగా, క్రియాత్మకంగా సాధించినది వివరణాత్మక సమాచారంతో తెలుసుకుని పర్యవేక్షణ చేయబడుతుంది. సాధారణంగా ఈ పథకంను అమలు పరిచే సంస్థలు ఉపకారవేతనములు పొందే లబ్దిదారుల తరగతి ప్రకారం మరియు బాల బాలికల సంఖ్య ప్రకారమూ త్రైమాసిక నివేదికలు ఇవ్వవలసి ఉంటుంది. ఆర్థిక విషయంలో క్రిందటి ఆర్థిక సంవత్సరంలో వాస్తవంగా అయిన ఖర్చుల వివరాలు ప్రస్తుతం నడుస్తున్న ఆర్థిక సంవత్సరంలో జరగబోయే వ్యయం గురించి సమాచారంతో సంబంధిత సంస్థలు నివేదికలు ఇస్తాయి. ఈ పథకంను అమలు పరిచే సంస్థలు ఇటీవల ఆడిట్ చేయబడిన ఖాతాలను గురించి కూడా నివేదికలను ఇవ్వవలసి ఉంటుంది.

## XII. సమీక్ష (ఇవాల్యుయేషన్)

దేశంలోని వివిధ ప్రదేశాలలో (ప్రాంతాలలో) ఈ పథకం యొక్క పనితీరు గురించి, 'సోషల్ జస్టిస్ అండ్ ఎంపవర్మెంట్' (సామాజిక న్యాయం మరియు అభివృద్ధి) మంత్రిత్వ శాఖ, ప్రతిష్ఠాత్మకమైన సంస్థలు/సంఘాలను అధ్యయనం చేయడానికి నియమిస్తుంది. ఈ అధ్యయనం మంత్రిత్వ శాఖ కేంద్ర నిధులను తీసుకుని పనిచేసే రిసెర్చ్ మరియు ట్రైనింగ్ వారి పర్యవేక్షణలో జరుగుతుంది.